# ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ ప్రజలు తమ అవసరాల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేటందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల పట్టణ అర్బన్ సీఐ జీవన్ గంగనాథ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మధ్య కాలాలలో పులివెందుల నందు ఎక్కువ దొంగ తనాలు జరుగుతున్నటువంటి నేపథ్యంలో ఎల్‌ఎంహెచ్‌ఎస్ పాంప్లెట్లనును పులివెందుల పట్టణం పులంగలు సర్కిల్ నందు ప్రజలకు తెలిసే విధంగా పట్టణ ఇన్స్పెక్టర్ సర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ పంపిణీ చేస్తూ ఎల్ హెచ్ ఎం ఎస్ సౌకర్యాన్ని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు .వాటిలో భాగంగా తమ సిబ్బందితో కలిసి జూనియర్ కాలేజ్ గాంధీజీ విగ్రహం దగ్గర వెహికిల్ చెకింగ్లో భాగంగా ఆర్సి లైసెన్సు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు



చక్రాయపేట, మేజర్ న్యూస్: ఇటీవల గువ్వల చెరువు ఘాట్ రోడ్ ప్రమాదం లో మృతి చెందిన డ్రైవర్ షరీఫ్ కుటుంబానికి అండగా నిలిచారు చక్రాయపేట మండలం ఉపాధ్యాయులు. స్నేహితుల సాయంతో రాబట్టిన 66 వేల రూపాయల నగదును, 5 సంచుల బియ్యం ను మండల విద్యాశాఖ అధికారులు జాఫర్ సాదిక్ మరియు రవికుమార్ లు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్ర్యమంలో ఆంధ్రజ్యోతి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పగడాల రమేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గంగారపు శివా రెడ్డి,భాస్కర్, ధాధపీర్, శ్రీనివాసులు, ఎరికల్ రెడ్డి,ధర్మారెడ్డి,కుళాయిబాబు,ఖాదర్ ఖాన్,సుబ్రమణ్యం, స్థానిక ఎమార్సి సిబ్బంది పాల్గొన్నారు.

# కంపోస్టు యార్డును తనిఖీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు శుక్రవారం మున్సిపల్ కంపోస్టు యార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త నుంచి ఎరువు ను తయారు చేయు విధానాన్ని దగ్గరుండి వర్కర్లకు నేర్పారు. వర్కర్లకు అవసరమైన గ్లౌసులు,మాస్కులు వెంటనే వారికి ఇవ్వాలని సూచించారు. కంపోస్టు యార్డు నందు మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. బయటి వ్యక్తులు ఎవరూ యార్డు నందు వుండకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర రావు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమము



కడప, ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో "స్వచ్ఛతా హీ సేవ 2024" కార్యక్రమము సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణము స్వచ్ఛమైన ఆక్సిజన్ చెట్ల ద్వారానే లభిస్తుంది కాబట్టి కార్యాలయంలో పనిచేయు వారందరూ మొక్కలు నాటవలెనని చెప్పారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి, కార్యాలయ సిబ్బంది అందరూ కూడా కార్యాలయము ఆవరణములో శుక్రవారం మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.నాగరాజు డి.ఎం అండ్ హెచ్.వో గారు,డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ డి.ఐ.ఓ,డాక్టర్ శశిభూషణ్ రెడ్డి డి.పి.ఎమ్.ఓ, ఎన్.హెచ్.ఎం, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, చింతకొమ్మదిన్నె వైద్యాధికారి రాఘవేంద్ర, మెడికల్ సూపరింటెండ్లు రమేష్, విజయభాస్కర్, జిల్లా సర్వేలెన్స్ ఆఫీసర్, మనోరమ డి.ఎం.ఓ, శ్రీదేవి ఏ.వో, డెమో భారతి, కార్యాలయము సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక రంగంపై మక్కువ చూపాలి

## ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం ఎంతో ముఖ్యం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి చదువు, ఆట పోటీలతో పాటు పర్యాటక రంగంపై కూడా మక్కువ చూపాలని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నేచర్ ఎడ్యుకేషన్ క్యాంప్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్టు రెంజ్ అధికారి బాల సుబ్రమణ్యం ఆదేశాల మేరకు ఇడుపులపాయ అటవీ ప్రాంతాలు, ఏకో, అనిమల్ పార్కులను సందర్శించారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఆయా పర్యాటనల ద్వారా ప్రకృతితో మమేకమై ఉన్న పర్యావరణాన్ని ఎలా సంరక్షించుకోవాలో, అడవుల్లోని జీవరాశులపై అవగాహన కలుగుతుందన్నారు. అలాగే ఆర్థికాభివృద్ధిని పెంచడంలో పర్యాటక రంగం ముఖ్యమైన పాత్ర వహిస్తుందన్నారు. పర్యాటక రంగాన్ని ఇంకా అభివృద్ధి చేస్తూ..దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి డివి సుబ్బయ్య, అధికారులు ఏ.మధు, మనోహర్ రెడ్డి, రెడ్డికుమారి, సుబ్బరాయుడు, బేబి, సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో లడ్డూ ప్రసాద కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ హరిత




చక్రాయపేట మేజర్ న్యూస్: రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ దేవస్థానంలో అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ హరిత తనిఖీలు చేసారు. నిత్యాన్నదానం,లడ్డు పులిహోర ప్రసాదాల కేంద్రాల తో పాటు స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. స్టోర్ రూం నందు ఉన్న ప్రతి సరుకు నుండి 250 గ్రాములను డాక్టర్ హరితకు ఆలయ అధికారులు పరీక్షల నిమిత్తం అందజేశారు. అలాగే గండిలో త్రాగునీరులో ఫ్లోరైడ్ శాతాన్ని కూడా పరిశీలించడం కోసం ఒక లీటరు మంచి నీరును అందజేశారు. వీటన్నిటిని పరిశీలించి మూడు రోజుల్లోపు రిపోర్టును తెలియజేస్తామని డాక్టర్ హరిత తెలిపారు. అనంతరం ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య గండి క్షేత్రంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించారు 44 షాపింగ్ రూములు ఉండగా అందులో 9 రూములు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామన్నారు. 9 రూములకు సంబంధించి లీజు ప్రకారం బహిరంగ వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్, స్టోర్ ఇంచార్జీ మురళీ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో జరిగిన చోరీ కేసులో సురేష్ కుమార్ అనే నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 13వ తేదీ రాత్రి సురేష్ కుమార్,అలెగ్జాండర్లు మద్యం దుకాణంలోకి ప్రవేశించి లాకర్ను పగలగొట్టి లాకర్లో ఉన్న సుమారు నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలను దొంగలించారు అన్నారు. దీంతో మద్యం దుకాణ సూపర్వైజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు ఎస్ఐ నారాయణలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సురేష్ కుమార్ ను అదుపులోకి తీసుకొని విచారించగా బ్రాందీ షాపులో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. సురేష్ వద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే పరారీలో ఉన్న అలగ్జాండర్ అనే వ్యక్తిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈ కేసును చేదించిన సీఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఎస్సై నారాయణ సిబ్బంది లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు.

# 29న శ్రీ దేవి త్రయ శతక మంజరి పుస్తకావిష్కరణ

కడప కల్చరల్ మేజర్ న్యూస్: హిందూ ధర్మం సమాజ ప్రార్థనా దేవాలయముల సంస్థ వారి ఆధ్వర్యంలో విశ్రాంత డైట్ ప్రిన్సిపల్, బహు శతక గ్రంథకర్త మామిళ్ళ వెంకట లోకనాథం రచించిన శ్రీ దేవి త్రయ శతక మంజరి పుస్తకావిష్కరణ సభ ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు పాత కడప హిందూ ధర్మం సమాజ ప్రార్థన దేవాలయం లో జరుగుతుం దని సంస్థ వైస్ చైర్మన్ కాల్వ సోమ కళానాథ రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మానికి సభాధ్యక్షులుగా కాల్వ అర్జున్ రెడ్డి( లోకేష్ రెడ్డి),ముఖ్య అతిథిగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి,పుస్తకావిష్కర్తగా మానవతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి, పుస్తక సమీక్షకులుగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, విశిష్ట అతిథులుగా ధర్మాచార్యులు డాక్టర్ పసుపులేటి శంకర్ ఏ పి బి సౌత్ భారత్ చైర్మన్ బన్ రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి లు పాల్గొంటారని చెప్పారు వీరితోపాటు ఆత్మీయ అతిథులుగా మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, సిండికేట్ బ్యాంకు విశ్రాంత రీజనల్ మేనేజర్ లేవాకు రఘునాథరెడ్డి, మానవతా సేవా సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్ రాటాల గోపి, తెలుగు కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోడూరు సుమన శ్రీ, సభా నిర్వహణ ఆకాశవాణి కడప కేంద్రం క్యాజువల్ అనౌన్సర్ భూమి రెడ్డి స్వరూపారాణి పాల్గొంటారని తెలిపారు.



# ఏపీఎండిసి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మంగంపేట ఆరోగ్య కేంద్రం నందు శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఆధ్యా మెడికల్ సర్వీసెస్ నిర్వహణలో తిరుపతి నుండి విచ్చేసిన వైద్య ప్రత్యేక నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు ఊపిరితిత్తుల వ్యాధిని పనులు మారుతి హాస్పిటల్ తిరుపతి డాక్టర్ వైష్ణవి ఎంబిబిఎస్ ఎండి జ్వరము మరియు అన్ని రకముల వ్యాధిని పనులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఎంబిబిఎస్ ఎండి ఉండే వ్యాధిని పనులు మారుతి హాస్పిటల్ డాక్టర్ నాగ ప్రియ ఏం బి బి ఎస్ ఎం ఎస్ ఓబిజి స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు అందించారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్ శ్యామ్ డాక్టర్ రామాంజనేయులు అశోక్ కుమార్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ 19 ఎంపికలలో మోడల్ స్కూల్ సత్తా



పుల్లంపేట,మేజర్ న్యూస్ ఏపీ మోడల్ స్కూల్ పుల్లంపేటలో ఎస్ జి ఎఫ్ అండర్ 19 గర్ల్స్ అండ్ బాయ్స్ క్రికెట్, సాఫ్ట్బాల్ బేస్బాల్ వైయస్సార్ కడప డిస్టిక్ సెలక్షన్స్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి జిల్లా జట్లకు ఎంపికయ్యారు. సాఫ్ట్బాల్ లో ఈ. రోహిత్ సెకండియర్ ఎంపీసీ, మధులత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, మేరీ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, హర్షిత ఫస్ట్ ఇయర్ సిఇసి, భరత్ టెన్త్ క్లాస్ ,రిషిత్ వర్మ 9 వ క్లాస్ అలాగే బేస్బాల్ పోటీలలో ఈ రోహిత్ సెకండ్ ఇయర్ ఎంపీసీ, మధులత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, దేవలత ఫస్ట్ ఇయర్ సిఇసి, భరత్ టెన్త్ క్లాస్, జగన్మోహన్ రెడ్డి 9 వ క్లాస్, మేరీ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, క్రికెట్ పోటీలలో ఫస్ట్ ఇయర్ సి ఏ సి, సంధ్య ఫస్ట్ ఇయర్ బైపిసి, మమత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, వీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు,శుక్రవారం కోడూరులో జరిగినటైక్వాండో పోటీలలో ఈ రోహిత్ సెకండియర్ ఎంపీసీ, భార్గవి సెకండ్ ఇయర్ ఎంపీసీ, ఎస్ లహరి టెన్త్ క్లాస్ , ఎల్ తేజస్విని టెన్త్ క్లాస్ కోడూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

# కురబలకోట విద్యుత్ ఈగా శంకర్ రెడ్డి



కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట మండల విద్యుత్ ఏఈ గా ఎన్.శంకర్ రెడ్డి శుక్రవారం భాద్యతలు చేపట్టాడు.మునుపు ఇదే మండ ˇలంలో సబ్ ఇంజనీర్ గా పనిచేశారు.తర్వాత ప్రొమోషన్‌లో పెద్దమండ్యం ఏ.ఈ బదిలీ అయ్యారు.శుక్రవారం బదిలీ పై తిరిగి కురబలకోట మండలాని కె రావడం విశేషం.ఇక్కడ పనిచేస్తున్న వెంకటరత్నం అవినీతి నిరోధకశాఖ దాడుల్లో పట్టుబడ్డారు. దీంతో అప్పటి నుండి సబ్ ఇంజనీర్‌గా నాగరాజు వ్యవహరిస్తున్నారు.బదిలీపై వచ్చిన ఈయన ప్రజలకు అందుబాటు లో ఉంటానని తెలిపారు.

# ధార్మిక సదస్సుకు పసుపులేటి శంకర్‌కు ఆహ్వానం



రాజంపేట,మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాయచోటి లో జిల్లా స్థాయిలో శనివారం జరిగే సనాతనం భారతీయం దేవాలయాల పరిరక్షణ సదస్సుకు ప్రధాన వక్తగా రాజంపేట స్పెషల్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను ఆహ్వానిస్తూ దేవాదాయ శాఖ అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ కమీషనర్ సి. విశ్వనాథ్ ఆహ్వానం పంపారు. రాయచోటిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయములో శనివారం ఉదయము 10 గంటల నుండి సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో అన్నమయ్య జిల్లాలోని అన్ని దేవాలయాల పాలకవర్గ చైర్మన్లు,పూజా రులు, సిబ్బంది, ధార్మిక భావాలు కల వ్యక్తులు పాల్గొంటారని పసుపులేటి శంకర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రజారోగ్యానికి భద్రత



కేవి పల్లె మేజర్ న్యూస్ కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రేష్మ ఆధ్వర్యాన పంచాయతీ రాజ్ మరియు ఆరోగ్య శాఖ అధికారుల బృందము గర్నిమిట్ట గ్రామము నందు పర్యటించి పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. అపరిశుభ్రమైన పరిసరాల నుండి దుర్వాసన రావడంతో పాటు అవి ఈగలు, దోమలు, బొద్దింకలు మరియు ఇతర క్రిమికీటకాలకు ఆవాసంగా మారి ప్రజలు తీసుకొనే నీరు, ఆహార పదార్థాలను కలుషితం చేస్తాయన్నారు. అతిసార, టైఫాయిడ్, కామెర్ల వ్యాప్తికి నీటి నిల్వలలో దోమలు వృద్ధి చెంది వాటి కాటు ద్వార మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాలు వ్యాప్తి చెందడానికి, అనేక రకాల అంటువ్యాధులు ప్రబలడానికి కారణమవుతాయని వివరించారు. ముఖ్యంగా చికెన్ షాపులు, హోటళ్లు, టీ స్టాల్స్, బేకరి స్వీట్ షాపులు, పానీ పూరి బండ్లు ఇతర షాపుల నుండి వెలువడే వ్యర్థాలను పొడి మరియు తడి చెత్త రూపంలో వేరు చేసి శాస్త్రీయముగా వాటిని పరిష్కరించాలన్నారు. వీధులలో, కాలువల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయరాదని సూచించారు. ప్రజారోగ్యాన్ని కాపాడడంలో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిక్బక్ తుల్లా, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, రుక్మిణి, ఆషా కార్యకర్త రెడ్డిలక్ష్మీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నూతన మేనేజరుకి శుభాకాంక్షలు తెలిపిన సచివాలయం ఉద్యోగులు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి మున్సిపాలిటీ మేనేజరుగా పి.ఆర్.మనోహర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ ఆధ్వర్యంలో నాయకులు కలసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.సచివాలయం ఉద్యోగులు బాగా కష్టపడి పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సచివాలయం ఉద్యోగులకు తన సహాయ,సహకారాలు ఎల్లపుడు ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీపీ వినోద్ కుమార్, నాయకులు శ్రీనివాసులు, శారద, రవీంద్ర నాయక్, ఉస్మాన్, రెడ్డెప్ప, రమేష్ పాల్గొన్నారు.

# డిక్లరేషన్ అడిగితే తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారా

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ డిక్లరేషన్ అడిగితే తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారా జగన్ అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిక్లరేషన్ అడిగినందుకు మీ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారా జగన్ 5 ఏళ్ల మీ ప్రభుత్వ పాలనలో రథ దహనాలు, విగ్రహాల విధ్వంసం, దేవుని మాన్యాల ఆక్రమణ, దేవాలయాల ఆస్తుల దోపిడీ, దేవాల యాల్లో అన్యమతస్తుల నియామకం, అన్యమత ప్రచారం, దేవాలయ దర్శనాలు, సేవల టిక్కెట్ల అమ్మకం, టీటీడీ పవిత్రతకు భంగం వంటి సనాతన ధర్మ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి, 151 కాస్తా 11 అయ్యాక కొత్తగా దేవాలయాల దర్శన నాటకం మొదలుపెట్టిన మాజీ సీఎం జగన్ అండ్కో ముందుగా హిందువులందరికీ బహిరంగ క్షమాపణలు చెప్పాలి, చేసిన తప్పులకు లెంపలు వేసుకోవాలి. అన్యమతస్తులు ఎప్పుడు తిరుమలకు వచ్చిన వారు కచ్చితంగా జీవో ఎంఎస్ నెంబర్ 311, రెవెన్యూ ఎండోమెంట్స్ రూల్ నెంబర్ 16 ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని ఇది బ్రిటిష్ కాలం నుండి అక్కడ కొనసాగుతుం దని, అది మీకు తెలిసి కూడా గతంలో మీరు వీటి అన్నిటిని తుంగలో తొక్కి స్వామి వారి దర్శనానికి మీరు వెళ్లారని ఏనాడు కూడా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో కుటుంబ సమేతంగా వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించని మీరు సనా తన ధర్మం గురించి మాట్లాడటం చాలా సిగ్గుచేటు మీరు ప్రజలకు బహిరంగం గా క్షమాపణ చెప్పి లెంపలేసుకుని తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చి స్వామివారి దర్శనానికి ఎప్పుడైనా మీరు రావచ్చు అలా చేయకపోతే మీరు రావడానికి అనర్హులు. కార్య క్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ పార్లమెంటు నాయకులు నగేష్ మహిళా నాయకురాలు ప్రభావతి పాల్గొన్నారు.

# కోళ్లబైలులో రూ.50 లక్షలతో రోడ్లు,కాలువల నిర్మాణం

## - భూమిపూజ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని కోళ్లబైలు పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.50 లక్షల వ్యయంతో రోడ్లు,కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడించారు.శుక్రవారం కోళ్లబైలు పంచాయతీ వెంకటేశ్వరపురం, బాబు కాలనీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు పనిచేసే ప్రభుత్వమని ప్రకటించారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి వారి విజ్ఞప్తి మేరకు పెద్దఎత్తున రోడ్లు మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ ప్రాంతంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనను అటకెక్కించిందని విమర్శించారు.తమ ప్రభుత్వం ప్రజలతో మమేకమై వారి అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలను అన్నివిధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కారం చేసే ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, రాటకొండ శ్రీని వాసులు నాయుడు,యర్రబల్లి వెంకటరమణరెడ్డి, మోహన్ రెడ్డి, రెడ్డి రాయల్స్, ఎంపిడిఓ భాను ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ సర్వేలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి

### జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి వెల్లడి



రాయచోటి, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రజాభిప్రాయం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మిళిత అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి కోరారు. శుక్రవారం సంబేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 ను రూపకల్పన చేశారన్నారు. ఈ విషయమై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని ఉపాధ్యా యులు, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా సర్వేలోని అంశాలపై తమ అభిప్రాయాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారన్నారు. ఈ సర్వేలో ఎక్కువ మంది పాల్గొనేలా మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత కేంద్రాన్ని సంద ర్శించారు. దివ్యాంగ విద్యార్థుల బోధనకు ఉపయోగిస్తున్న బోధనోపకర ణాల ను, బోధన చేస్తున్న తీరును పరిశీలించారు. మండలంలోని దివ్యాంగ విద్యార్థు లు అందరినీ భవిత కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయించి వారి సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అదే ఆవరణంలో ఉన్న ప్రభుత్వ పాఠ్యపుస్తకాల గదికి చేరుకుని రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాల పంపిణీని పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్టిక్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, ఎంఈఓ 1 రమాదేవి, ఎంఈఓ2 శ్రీని వాసులు, సమ్మిళిత విద్య ఉపాధ్యాయులు రవిప్రసాద్, హరిత, హెడ్‌టీచర్ జయమ్మ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పుష్పలత, ఎంఆర్సి కంప్యూటర్ ఆపరేటర్ ప్రదీప్, సిఆర్‌పి నరేంద్ర పాల్గొన్నారు.

# భారతీయుల్లో ఉద్యమస్ఫూర్తిని నింపిన భగత్ సింగ్

### - ఆయన సేవలను కొనియాడిన ప్రముఖులు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన భగత్ సింగ్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. భారత స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ అనాడు యువతకు మార్గదర్శకుడయ్యారని కొనియాడారు. పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన ఈయన లాహోరులో విద్యాభ్యాసం చేశాడని గుర్తు చేశారు. భగత్ సింగ్ బ్రిటిష్ పాలన వ్యతిరేకని, జలియన్ వాలాబాగ్ బ్రిటిష్ అణచివేత విధానాలకు ధీటుగా విప్లవ సిద్ధాంతాలతో స్వాతంత్రం పొందాలని భావించాడు. ఢిల్లీ సెంట్రల్ అసెంబ్లీలో బాంబు విసిరి పట్టుపడి ఉరిశిక్షకు లోనయ్యాడన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి అయ్యాడని, నేటి యువత కూడా దేశ రక్షణకు, అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ నేటి యువత ప్రతిరోజు నాయకులను గురుంచి ఒక్కొక్కరిగా తెలుసు కోవాలని, వారి స్ఫూర్తితో ముందుకు నడిచి స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. న్యాయవాది సోమ శేఖర్ మాట్లాడుతూ యువత దేశభవితకు ఔన్నత్యానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ అధికారి సేగు రెడ్డప్ప రెడ్డి, అధ్యాపకురాలు శివ పార్వతి దేవి, తాళంబేడు సాయి శంకర్ రెడ్డి, గంగరాజు జేఏసి నాయకులు ఉత్తన్న, విద్యార్థులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో నిర్విరామంగా మొక్కలు నాటే కార్యక్రమం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలో మహా యజ్ఞంలో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతోందని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడించారు. శుక్రవారం నీరుగట్టువారి పల్లె, మునెప్ప కాలనీలో మున్సిపల్ కమిషనర్ కే. ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం కాలుష్యం అమాంతం పెరిగిపోయి వాతావరణం కలుషితం అయిపోయిం దన్నా రు. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని నియంత్రించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందన్నారు. మదనపల్లి పట్టణంలో ఇప్పటికే వేలాది మొక్కలు నాటామని, మొత్తం పదివేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి, టిడిపి నాయకులు రామిశెట్టి (కమలామ్రి) కృష్ణ, సంగం శ్రీనివాసులు, నాదెళ్ల శివన్న, నాగార్జునబాబు, కలకడ వేణుగోపాల్, ఇంతియాజ్, దుబ్బిగాళ్ల భాస్కర్, కదిరి రాజకుమార్, మంజు, రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్రంకొండ విద్యుత్ ఏఈగా ఉత్తన్న బాధ్యతలు



గుర్రంకొండ, మేజర్ న్యూస్ : పీలేరు నియోజకవర్గం, గుర్రంకొండ విద్యుత్ శాఖ ఏఈగా ఉత్తన్న బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ, వార్డు సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ట్రెజరర్ సుధీర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ ఉత్తన్న ఎంతో సమర్థవంతమైన అధికారి అని, ఆయన గుర్రంకొండ ఏఈగా రావడం శుభ పరిణామ మన్నారు. ప్రజలు, అన్నదాతలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిం చడంలో ఉత్తన్న వెలకట్టలేనిదని కొనియాడారు. అనంతరం ఏఈ ఉత్తన్న మాట్లాడుతూ ప్రజలు, రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తానని, ఎనర్జీ అసిస్టెంట్లకు తనవంతు సహాయ, సహకారాలు అందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి లయన్స్ క్లబ్ నందు 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు జరిగాయని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేదిత మరియు జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు సూచనలు, మందులు అందించి వారి ఇండ్లుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ప్రత్యేక కార్యాచరణలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిరంతరం కొనసాగు తాయ న్నారు. ఈ సేవలు అవసరమైన ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదిక

### - కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదికని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం సేవలు ప్రజలకు సులభంగా, వేగంగా అందుతున్నాయన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకుముందు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటు వాటికి నీరు పోశారు. స్వచ్ఛభారత్ -2024లో భాగంగా సంస్కార్ స్వచ్ఛత, స్వభావ్ స్వచ్ఛత కార్యక్రమాన్ని పంచాయతీలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షబానా, బోర్వెల్ వెంకటేష్ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పలపాటి అంకాలమ్మ గుడిలో ముక్కా వరలక్ష్మమ్మ ప్రత్యేక పూజలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: కుటుంబ సమేతంగా రైల్వే కోడూర్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ టిడిపి యువ నాయకులు సాయివికాస్ రెడ్డి శిరీష ముక్కా కుటుంబ సభ్యులు ఉప్పలపాటి అంకాలమ్మ దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆర్వ శ్రీధర్ బత్తెన వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న పది కుటుంబాలు



కలికిరి మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీలో 10 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీ నుండి మాజీ ఎస్ వియూ పాలక మండలి సభ్యులు పల్లవోలు రెడ్డప్ప రెడ్డి చొరవతో కలికిరి ప్రాంతీయ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరి తీర్థంపచుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉమ్మడి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి మంచి కార్యక్రమాలు చూసి పార్టీ తీర్థం పుచుచ్చుకున్నామని తెలియజేశారు. పార్టీ లో చేరిన వారిలో కే సోమశేఖర, జి గురుస్వామి, ఏ మల్లీ, ఆర్ వెంకటాద్రి, కే సాయికుమార్ ఎం ఎల్లయ్య, ఏ మహేష్, పి నాగభూషణం, పి నరేష్, పాల్గొన్నారు.

# మత్తు పట్ల కాకుండా యువత జీవన శైలి అందరికి ఆదర్శంగా ఉండాలి

## ఎంపీడీఓ లోకేశ్వర్ రావు

## స్నేహంతోనే చెడు దారి నుండి మంచి నడవడిక స్నేహంతోనే సాధ్యం : ప్రిన్సిపల్ శ్రీరాములు



లింగాల, మేజర్‌న్యూస్ : యువత జీవన శైలి మత్తు బారి న కాకుండా అందరికీ ఆదర్శంగా ఉండాలని లింగాల ఎంపీడీఓ లోకేశ్వర్ రావు పేర్కొన్నారు. లింగాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ అధ్యక్షతన పులివెందుల పోలీస్ శాఖ వారి సహకారంతో నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అనే అంశం పై శుక్రవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ లోకేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ లో సరదాల కోసం మత్తు పానీయలు, పదార్థాల అలవాట్లు కాకుండా యువత విద్యార్థి దశ నుండే తన జీవన శైలి అందరికి ఆదర్శంగాను తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు వచ్చేలా, విద్యా బోధనలు నేర్పిన గురువులకు గౌరవం పెంచేలా సామాజిక స్పృహ కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు బానిస అవుతున్న పక్క వారిని సన్మార్గం లో నడిచేలా చేయడం ఒక్క స్నేహం తోనే సాధ్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాశాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివ రాం మాట్లాడుతూ సరదా సరదాగా అలవాట్లు చివరికి ఆ వ్యక్తి తో పాటు వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేయడమె కాకుండా ఆరోగ్యం క్షిణించడం తద్వారా ఆర్థికంగానూ వెనుకబాటుకి గురి కావడం సమాజంలో గౌరవం కోల్పోవడం జరుగుతుంది కావున చిన్న వయసు నుండే మంచి నడవడికలు అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సమాజంలో యువత వారి వారి పుట్టినరోజు లాంటి వేడుకలలో ఫ్యాషన్ ప్రపంచం వైపు ఉందని, అలాంటి సందర్భాలలో విద్యార్థి దశ నుండే రక్తదానం, మొక్కలు నాటడం, పేదలకు, వృద్దులకు సహాయక కార్యక్రమాలతో ఆ ఫ్యాషన్ ను సమాజ హితం వైపు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,ప్రాథమిక వైద్యాశాల సూపర్వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రటరీ విజయ జ్యోతి, మహిళా పోలీస్ రాజేశ్వరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి మండల కో. ఆర్డినేటర్ మస్తాన్ బాషా, రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్‌లు పాల్గొన్నారు.

# వామ పక్ష పోరాట యోధుడు సీతారాం ఏచూరి

## సంతాప సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్



కడప సిటి మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పీఠికలోని అంశాలకు రక్షకుడిగా, లౌకిక ప్రజాస్వామ్య రక్షణ కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ తెలిపారు. శుక్రవారం కడప ప్రెస్ క్లబ్లో సీతారామచూరి సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ లౌకిక ప్రజాస్వామ్య భారతాన్ని శ్వాసించారు. సామ్యవాద దృష్టి తో పాలన జరగాలని జీవించారని తెలిపారు భారత ప్రజాస్వామ్యంలో ఇప్పుడు ఆయన లేని లోటు పెద్ద శూన్యం అన్నారు. విలువలు కోసం నిబద్ధతతో ఆయన సాగించిన పోరాటం ఎందరికో దారి చూపించిందన్నారు. దేశ భవిత కోసం ఆయన వెల్లడించిన ఆలోచనలని వ్యతిరేకించడానికి ప్రత్యర్థి పార్టీలు కూడా సాహసించ లేదన్నారు. చివరకు ఆయన శరీరాన్ని కూడా వైద్య, విద్య కోసం ఢిల్లీ ఎయిమ్స్ కు అప్పగించారని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లోకి నిటారుగా ప్రాపంచిక వామపక్ష మహావృక్షంగా ఎదిగారని కొనియాడారు శ్రీకృష్ణదేవర, బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు గుర్రప్ప సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శివకుమార్ రామ్మోహన్ మనోహర్ ఐ ఎన్ సుబ్బమ్మ దస్తగిరి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసులు సత్యం అన్వేష్ విద్యార్థి యువజన సంఘాల నాయకులు రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



చెన్నూరు,మేజర్‌న్యూస్: చెన్నూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి సునీత ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్ణంధ్ర 2047లో భాగంగా చెన్నూరు మండల స్థాయిలోని అన్ని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సునీత మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 వ్యాసరచన, ప్రసంగం,డిబేట్ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వ్యాసరచన పోటీలో ఆర్‌ఆర్ పాఠశాల విద్యార్థిని వి.వి.ఎస్ పూజిత, ప్రసంగం పోటీలో చిన్నమాచుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై.హాసిని, డిబేట్ పోటీలో శ్రీ భారతి పాఠశాల విద్యార్థిని బి.లక్ష్మీ సాయి సృజన విజయ్ నిలిచారన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. విజేతలు నిలిచిన వారిని జిల్లా స్థాయికి పంపుతామన్నారు. జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర నారాయణ,మండల విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## ఎస్ఐ.ప్రతాప్ రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ మరియు ఎలిమెంట్ కలిగి ఉండాలని ఎస్ఐ. ప్రతాప్ రెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక ఆర్ఎస్ రోడ్డు లో వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ ఎలిమెంట్ తదితర రికార్డులను పరిశీలించారు లైసెన్సు ఎలిమెంట్ లేని వారికి జరిమానా విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ ఎలిమెంట్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే లైసెన్స్ ఇన్సూరెన్స్ లేనప్పుడు ఎలాంటి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందమన్నారు దాంతో తమ కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నపిల్లలు వాహనాలతో రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రజలకు వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీరు ఈ నీరు

## పాదచారులు, వాహనదారులుతీవ్ర ఇబ్బందులు



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్ : మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామం మెయిన్ రోడ్డు పైన (దోడియం రూట్)లో సెంటర్ లో గత రెండు రోజుల కిందట కురిసిన వర్షం నీరు నిల్వ ఉండడంతో పాదచారులు, వాహనదారులు, రోడ్డు పక్కనే ఉన్న షాపుల వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ఇది నిత్యకృత్యంగా మారిందని చిన్నపాటి వర్షం పడితే చాలు ఇలా నీరు నిలిచిపోయి ఇబ్బందికరంగా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా వర్షం నీరు పోయేందుకు సరైన మార్గం లేక ఈ వర్షం నీరు కొన్ని రోజులు రోడ్డుపైన నిలువ ఉండటంతో కారు,ఆటోలు, మోటార్, సైకిల్ తదితర వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు మార్గంలో నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఇలా నీరు నిల్వ ఉండటానికి కారణం అచ్చట రోడ్డు పల్లంగా ఎత్తుగా ఉండటమే కారణం. ఇక్కడున్న వర్షపు నీరు బయటకు పోయేందుకు సరైన మార్గం లేకపోవడంతో నీరు నిల్వ ఉంటుందని ప్రజలు ఇబ్బందులు తోడుగా నీరు నిల్వ ఉండడంతో రోడ్డు గుంతలు పడే అవకాశం ఉంది కనుక, సంబంధించిన అధికారులు ప్రధానమే రోడ్డు ఉన్నటువంటి రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ దోమలతో కుట్టించుకోకూడదు

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నాగరాజు



ముద్దనూరు, మేజర్ న్యూస్: ఎట్టి పరిస్థితుల్లోనూ దోమలతో కుట్టించుకోకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా ముద్దనూరులోని ఎస్టీ కాలనీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలతో ఎట్టి పరిస్థితుల్లోనూ కుట్టించుకోకూడదు అన్నారు. దోమల ద్వారానే అనేక ప్రమాదకర జ్వరాలు సోకుతున్నాయని,ఈ విషయమై ప్రజల అప్రమత్తమై దోమలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట టైగర్ దోమ గుడ్లు పెడుతుందని, తద్వారా కుట్టడం వలన డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. ప్లాస్మోడియం ఫాల్సిఫెరియం ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా, ప్రమాదకరమైన జ్వరాలు సోకుతాయన్నారు. మలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు తదితరాలు దోమలు కుట్టడం ద్వారా వస్తాయి అన్నారు. దోమ గుడ్లను ఎలా నాశనం చేయాలి అన్న విషయాలను విసిదీకరించారు. ఫ్రైడే- ఫ్రైడే కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దీనిని పాటించడం ద్వారా చాలా వరకు దోమలను నివారించుకోవచ్చు అన్నారు. ప్రతి ఇంటిలోని తొట్లు, కుండలు, వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ్ లు ,వీది రోళులను, శుభ్రం చేసుకోవాలన్నారు . ఇళ్లలోని బాన లు, తొట్లు లను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేసి ఆరబెట్టి ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. డ్రైనేజ్లలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేటట్లు చేసుకోవాలన్నారు. వేపాకు పొగ వేసుకోవాలన్నారు. దోమ కుట్టకూడదు పుట్టకూడదు అనే నినాదంతో జాగ్రత్త వహించాలన్నారు. ఇక్కడి ప్రజలను ఆరోగ్య విద్య ద్వారా చైతన్యపరిచారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి, వైద్య సిబ్బంది ఒకటవ వార్డు ప్రజలు తదితరులు , పాల్గొన్నట్లు, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు.

# జడ్పీ హైస్కూల్లో కంటి పరీక్షలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: టంగుటూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో కంటి వైద్య నిపుణులు కెజె.రఘురామ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు 134 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 8 మంది విద్యార్థులకు కంటి అద్దాల అవసరమని తెలిపారు, కంటి అద్దాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యార్థులకు అందిస్తామన్నారు. నేత్రాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కంటి వైద్య నిపుణులు వివరించారు విద్యార్థులు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు మండలంలోని అప్పర్ ప్రైమరీ, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తామని రఘురామ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు తేజ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ ఏఎన్ఎంలుప్రసన్న, కృష్ణవేణి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎర్రబల్లి లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్‌కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో యం.పి.హెచ్. ఈ.ఓ. సతీష్ కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, యం.ఎల్.హెచ్.పి. వైభవి. ఆరోగ్య కార్యకర్త లక్ష్మీ భార్గవి. ఆశా కార్యకర్తలు కమలమ్మ, రామలక్షుమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# గండి కోట మన చరిత్ర వార సత్వ సంపద:ఎంఎల్‌ఏ ఆదినారాయణ రెడ్డి

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా జమ్మలమడుగు మండలం గండికోట లో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎంఎల్ఏ ఆదినారాయణరెడ్డి పత్రిక ముఖంగా తెలియ జేశారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కలెక్టర్ లోతేశ్ శివ శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఏటీఎం ప్రారంభం, హార్స్ రైడింగ్ , జానపద నృత్యాలు, జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి భూపేస్ రెడ్డి గుర్రపు స్వారీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ గండికోట అభి వృద్ధికి పాటు పడుతుందని తెలియ జేశారు. అనంతరం ముఖ్య అతిథి కలెక్టర్ మాట్లాడుతూ గండికోట ప్రపంచ గుర్తింపు పొందడం వరల్డ్ హెరిటేజ్ సైట్, గ్రాండ కెన్యాన్ ఆఫ్ ఇండియా చాలా సంతోషకరమని తెలియ జేశారు. గండికోట ఉత్సవాలు దగ్గరలో జరుపబడతాయి అని తెలియజేశారు.

# సీజన్ వ్యాధులపై విద్యార్థి విద్యార్థులకు వైద్య పరీక్షలు



కలసపాడు, మేజర్‌న్యూస్:కాశినాయన మండ లంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఎం.జనార్దన్ రెడ్డి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. జలుబు, దగ్గు, జ్వరము, అలర్జీ తదితర సీజనల్ వ్యాధులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి గత పరిసరాల శుభ్రతను విద్యార్థులు పాటిస్తే సీజనల్ వ్యాధులు దరిచే రవన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వ హించి వారికి అవసరమైనటువంటి మందులను అందజేశారు. పలువురు స్థానికులు పాఠశాల వద్దకు వచ్చి డాక్టర్ జనార్ధన్ రెడ్డి వద్ద వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడే వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఫర్హానా బేగం, అనూష, అనీఫ్, రత్నం, ఉపాధ్యాయులు రవీంద్రబాబు, దాదా పీర్, సురేష్ కుమార్, వాకా చంద్రశేఖర్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# విజన్ స్వర్ణాంధ్ర 2047



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజన్ స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వము, చర్చ గోష్టిలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎర్రగుంట్లకు చెందిన ఎం.సంగీత(9వ తరగతి) వక్తృత్వపు పోటీలో మొదటి స్థానంలోనూ, ఎం.మణి (9వ తరగతి) వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోట్లదుర్తి సి.శివతేజవతి (10వ తరగతి) మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, విద్యార్థిని ఎస్ సన (10వ తరగతి) వీరిరువురు చర్చ గోష్టి పోటీలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులు శనివారం 28-09-2024 రోజున కడప నగరం లోని మున్సిపల్ హై స్కూల్ గాంధీ నగర్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు, అని మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# పర్యాటక రంగం ప్రధానమైన రంగం

## డాక్టర్ తులసి రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: పర్యాటక రంగం ప్రధానమైన రంగమని ఈ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ అన్నారు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రం గండి క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా సెప్టెంబర్ 22ను ప్రపంచ పర్యాటక దినంగా జరుపుకోవాలని 1980లో ప్రకటించింది అన్నారు. సామాజిక సాంస్కృతిక రంగాల మీద పర్యాటక రంగం ఎక్కువ ప్రభావితం చూపుతుందన్నారు. కడప జిల్లాలో పర్యాటక రంగాలకు కావలసిన వసతులను ప్రభుత్వాలు కల్పించాలన్నారు పులివెందుల నియోజకవర్గం లో ఉన్న గండి వీరాంజనేయ స్వామి దేవాలయం అతి పురాతన ఆలయం అని పవిత్ర పాపాఘ్నయ తీరాన ప్రకృతి అందచందాలతో ఉంటుందన్నారు. ప్రతి ప్రకృతి ప్రేమికుడు గండి క్షేత్రాన్ని సందర్శించాలన్నారు ఈ కార్యక్రమంలో గండి క్షేత్రం టూరిజం మేనేజర్ రామాంజనేయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న నాగరాజు సుబ్బరాయుడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణమ్మ తెలిపారు. అండర్-14 విభాగంలో కావ్య, నందిని, సుమశ్రీ, మేఘన గంగోత్రి, మేఘన, అండర్-17 విభాగంలో జయశ్రీ, పల్లవి, ఆయేషా, చంద్రిక, ధరణి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల హెచ్ఎం, ఫిజికల్ డైరెక్టర్ విజయ భారతి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

# మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత సేవ కార్యక్రమం

## మున్సిపల్ కమిషనర్ రాముడు




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొంటూ పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత మీ సేవా కార్యక్రమాలను చేపట్టారు వాటిలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాముడు తన సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం నందు స్వచ్ఛత హి సేవ 2024. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖాధిపతులు, పురపాలక సంఘం సిబ్బంది,సచివాలయం శానిటరీ సెక్రటరీ లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌గా జగన్నాథం బాధ్యతల స్వీకారం



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం నగర పంచాయతీ నూతన కమిషనర్ గా జగన్నాథం బాధ్యత స్వీకరించారు ఈయన గతంలో ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమిషనర్ గాను పనిచేశారు చిత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ అక్కడి నుంచి ఇప్పుడు సాధారణ బదిలీలో భాగంగా కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ గా బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేసిన కమిషనర్ రాముడు పులివెందులకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు ప్రజలు కూడా ఏ సమస్య ఉన్న తమ వద్దకు వచ్చి చెప్పుకుంటే పరిష్కారం మార్గం చూపుతానన్నారు. నగర పంచాయతీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన కోరుకునే విధంగా కమలాపూర%శీ% నగర పంచాయతీ అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .

# ప్రతి ఒక్కరిలో సేవగుణం ఉండాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరిలో సేవగుణం కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని నందిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లోని చెత్తాచెదారాన్ని విధ్యార్థులు తొలగించి శుభ్రం చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా ద్వారా దత్తత గ్రామమైన నందిపల్లిలో తమ విధ్యార్థులు పరిసర ప్రాంతాల్లో శ్రమదానం చేశారన్నారు. పెరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పేందుకు ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను శుభ్రత పాటించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ, పాఠశాల హెచ్ఎం చలపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయాలి

## దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నియోజకవర్గంలోని పీలేరు పట్టణం శ్రీ లక్ష్మీ హాస్పిటల్ పేరుతో వేలాది రూపాయలు దోచేస్తున్న డాక్టర్ గుండ్లూరి రామాంజులుపై శాఖపరమైన చర్యలు తీసుకోని అయన గుర్తింపును రద్దు చేయాలని డి.బి.ఎస్.ఎఫ్. ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల కాలంలో నగరి ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లిన వైద్యులు పట్టణంలో ఓ ప్రవేట్ ఆసుపత్రి పెట్టుకొని విధులను బహిష్కరించి తన సొంత ఆసుపత్రి నందు పనిచేస్తూ ప్రతి పేషెంట్ కు జబ్బును బట్టి అవసరం ఉన్న లేకపోయినా సిటీ స్కాన్ రాస్తూ వేలాది రూపా యలు దోచుకుంటున్న డాక్టర్ రామాంజులును ప్రభుత్వ ఉద్యోగం నుంచి తక్షణమే తొలగించాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ఎచిన్న జబ్బుతో ఆసుపత్రికి వచ్చిన ప్రతి జబ్బుకు సిటీ స్కాన్ రాయడం లక్షలాది రూపాయలు దోచేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య చిన్న ఆపరేషన్ చేసిన వేల రూపాయలు వసూలు చేస్తూ రోగుల నిలువు దోపిడికి పాల్పడుతున్న డాక్టర్ గుండ్లూరి రామాంజులు నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి ఆసుపత్రి గుర్తింపును మరియు అయన డాక్టర్ పట్టాను రద్దు చేయాలని జిల్లా అధికారులు పట్టణంలో అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ ఆ అధికారులు నాలుగు గోడల మధ్య మామూళ్ల మత్తులో ఉన్నం త వరకు ఎవరి మీద ఎలాంటి చర్యలు ఉండవని దానికి నిదర్శనంగా ప్రభుత్వ డాక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఏదో ఒక సాకుతో సెలవు పెట్టి మరి ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తూ స్కానింగ్‌లు చేస్తూ అన్ని విధాలుగా రోగులను దోచేస్తున్న డాక్టర్ రామాంజులును తక్షణమే ప్రభుత్వ విధుల నుంచి తొలగించి ఆసుపత్రి గుర్తింపును డాక్టర్ పట్టాను రద్దు చేయాలని లేని యెడల జిల్లా డి. యం. హెచ్. ఓ. కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**– ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్**



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏం.సి.ఏ ఏం.బి.ఏ మొదటి సంవత్సరము తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మొదటి సంవత్సరం విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులను తమపై ఉన్న నమ్మకంతో తమ పిల్లలను ఇక్కడ చేర్పిన తల్లిదండ్రులకు కృత జ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. మా కళాశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని ఆయన అన్నారు. కళాశాలలోని విద్యార్థులకు అంత ర్జాతీయ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లను అందజేస్తున్నామని, విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలన్నారు. ఏం.సి.ఏ విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలి జెన్స్, డేటా సైన్స్, బ్లాక్ చైన్ మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించా లని పరిశోధనలపై దృష్టి సారించా లన్నారు. మా కళాశాలకు ఎన్.బి.ఎ నాక్ ఎం అక్రిడిటేషన్లు ఉన్నా యన్నారు. విద్యార్థులు కళాశాలలో ల్యాబ్, లైబ్రరీ, ఇన్నోవేషన్‌సెల్ సకాలంలో వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ గీతదేవి, డాక్టర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



సుండుపల్లె మేజర్ న్యూస్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరిం చుకుని ఈ సంవత్సరం అన్నమయ్య జిల్లా నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఎస్ అంజద్ భాష సిద్ధారెడ్డి గారి పల్లి (ఉర్దూ) సుండుపల్లి మండలం గారిని, సుండుపల్లె మండల నాయకులు, పేరెంట్స్ కమిటీ, మండలంలోని ఇతర సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అన్నమయ్య జిల్లా అధ్యక్షు లు అంకం శివారెడ్డి మాట్లాడుతూ అంజాద్ భాష లాంటి ఉన్నతమైన వ్యక్తికి, సేవ తత్ప రత, కలిగిన వ్యక్తికి వృత్తినే దైవంగా భావించే ఈయనకు అవార్డు రావడం అభినందనీయమని అలాగే ఈ అవార్డు అంజద్‌భాషాకి మరింత బాధ్యతను పెంచిందని నిత్యం విద్యాభివృద్ధికి, ముందుకంటే ఎక్కువ కృషి చేయాలని అప్పుడే ఈ అవార్డు గౌరవం నిలబడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్ ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ ఆరి పుల్ల మైనారిటీ నాయకులు మున్వర్ భాష, సునీరు మండల నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, ఇస్మాయిల్ ఆంజనేయులు రమణ, వరప్రసాద్, అజిజూర్ రహమాన్ ఆర్థిక కార్యదర్శి మనీ, శ్రీధర్ రెడ్డి శంకర్, నాగరాజు, దేవల నాయక్, ప్రధాన ఉపాధ్యాయులు అబీదుల్లా, జయన్న గ్రామ ప్రజలు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

## పటాకుల లారీ సీజ్



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెంలో శుక్రవారం శివకాశి నుంచి ప్రొద్దుటూ పటాకులు తీసుకు వెళుతున్న లారీని చిన్నమండెం తాసిల్దారు నరసింహులు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు కెళ్తే శివకాశి నుంచి టిఎన్ 79 ఎఫ్ 61 18 నెంబర్ లారీ పలమనేర్లు 30 బాక్సుల పటాకులు దించి చిన్నమండెం లో 96 బాక్సులు అన్లోడ్ చేసిన తర్వాత అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు చిన్నమండెం తాసిల్దార్ నరసింహులు చిన్నమండెం ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బందితో లారీని సీజ్ చేసి పటాకుల గూడెం లో భద్రపరిచినట్లు తాసిల్దార్ నరసింహులు తెలిపారు. అందులో ఉన్నటువంటి 322 బాక్సులు ప్రొద్దుటూరుకు చెందిన నాలుగు పటాకుల అంగళ్ళ వారివని లారీ డ్రైవర్ తెలిపినట్లు ఆయన తెలిపారు

## చైతన్య సంస్థలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల అన్నదానం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : దేవర సినిమా రిలీజ్ వేళ బార్లపల్లి జూనియర్ ఎన్టీర్ అభిమానులు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అనుబంధ సంస్థ అయిన ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిన్నారులకు,ఆనంద ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్దులకు పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ కృష్ణ చరణ్ మాట్లాడుతూ దేవర చిత్రం విజయవంతం కావాలని కోరుకుంటూ అయన ఇలాంటి చిత్రాలు మరెన్నో చెయ్యాలని ఆశిస్తున్నా మన్నారు. కార్యక్రమం నందు చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ కమ్ ప్రెసిడెంట్ ఎం.పి ఆనందన్,సంస్థ ట్రెజరర్ పట్నం గిరిజమ్మాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణ చరణ్,బార్లపల్లి ఎన్టీర్ అభిమానులు వెంకటేష్, దిలీప్, వినోద్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




రాయచోటి టౌన్,మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నమయ్య జిల్లా ఎల్‌డిఎం ఆంజనేయులు సూచిం చారు. పాత రాయచోటిలోని మున్సిపాలిటీ కార్మికులకు స్వచ్ఛత హి సేవ కార్య క్రమాన్ని వీఐడీఎస్ సంస్థ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌డిఎం ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటిస్తు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం మన సొంతమని చెప్పారు. బ్యాంకుల నందు ఉన్న కేంద్ర ప్రభు త్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కెనరా బ్యాంక్ నోడల్ మేనేజర్ మాట్లాడుతూ సామాజిక భద్రత పథకాలు ప్రధాన మంత్రి సురక్షా యోజన పథకము, జీవన జ్యోతి యోజన పథకము, అటర్ ఫెంక్షన్ యోజన పథకము, సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరిం చారు. విఐడి సంస్థ కోఆర్డినేటర్ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథక మైన ప్రధాన మంత్రి జనధన అకౌంట్ యోజనా పథకము గురించి వివరించారు. తరువాత ఎల్డిఎం మున్సిపాలిటీ కార్మికులకి ఆప్రాన్స్ ఇవ్వడం జరిగినది. కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ వాసుబాబు సహకారంతో నిర్వహించారు. కార్య క్రమంలో వీఐడీఎస్ సిబ్బండి సాయిలక్ష్మి, పవన్ కుమార్, శానిటరీ ఇన్సెస్పెక్టర్ రామ్‌మోహన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేచ్ఛ పూరిత ఉపాధ్యాయ బోధన అవకాశం కల్పించాలి

**ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి**



సుండుపల్లె మేజర్ న్యూస్ సభ్యత్వ నమోదులో భాగంగా సుండుపల్లె మండలంలోని మడితాడు, జీకే రాచ పల్లి ,సుండుపల్లె మెయిన్ తదితర ప్రాథమికోన్నత పాఠశాల నందు సుండుపల్లె మండలం ఎస్టియు శాఖతో కలిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పాల్గొనడం జరిగినది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలన్నీ కూడా ఉపాధ్యాయులకు పని భారం పెంచుతున్నాయి అందులో ముఖ్యంగా యాప్ ల పేర్లతో శిక్షణలని, %షవఎవఇ% మీటింగ్లను ,ఆన్లైన్ రిజిస్ట్రేషన్ , ఆన్లైన్ సబ్ మిషన్ అని అనేక రకమైనటువంటి బోధనేతర్పనులను పూరించమని అధికారులు ఒత్తిడి చేయడం మరియు ఫేషియల్ అటెండెన్స్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, టాయిలెట్ ఇన్ఫెక్షన్ ఫామ్ పూరిం పూరించడం మొదలైన బోధమేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులు నిర్వహించడం వలన, స్వేచ్ఛపూరిత వాతావరణంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యను అందించలేక పోతున్నారు టైం లైన్ టార్గెట్ తో దీక్ష ఆ పని, లిప్, ఫిర్కి,ఈ లక్ష యాప్, ఇలా అనేక రకాలైన యాప్ ల లో ముందస్తుగా ఎటువంటి శిక్షణ లేకుండా, పూరించమని, ఈరోజే చేయాలి, ఇప్పుడే చేయాలి మోస్ట్ అర్జెంట్ అని వాట్సాప్ లలో మెసేజ్ లు పెడుతూ బోధనకు కుంటుపడేలాగా ఉన్నటువంటి వీటిని తొలగించి ఉపాధ్యాయులను కేవలం బోధించడానికి మాత్రమే ఉండేటట్లు చూడాలని ఆయన కోరారు. సంఘ నాయకులతో చర్చించిన తర్వాత కొత్త ప్రభుత్వం కూడా విద్యలో కొత్త విషయాలను అమలు చేసినట్లయితే ఫలితాలు విజయవంతంగా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగినది .అలాగే పిఆర్సి కమిటీ అయితే నేమి ఐఆర్ ఐతేనేమి ,రావలసిన బకాయిల విషయమైతేనేమి మొదలుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రూ. కోట్లలో వ్యయం ... ఫలితం శూన్యం

## చిట్వేలి మండలంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాల పనితీరుపై తీవ్ర విమర్శలు





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం లో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను ఏర్పాటుచేసి పట్టణాలలో గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇచ్చి తిరిగి ఆ చెత్తను ఎరువుగా మార్చి రైతులకు అందజేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేశారు ఇలాంటి ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ కూడా చిట్వేలి మండలంలో ఎక్కడ కూడా ఒక్కటి కూడా పనిచేసిన దాఖలు లేవు ప్రభుత్వం ఆశయం గొప్పదే అయినప్పటికీ దాన్ని ఆచరించ వలసిన అధికారులు ఆచరించకపోవడం వల్ల ప్రభుత్వ ఆశయాలు నీరుగారి పోతున్నాయి లోపం ఎక్కడ ఉందో తెలియదు కానీ ప్రభుత్వం నుంచి నిధులు లేక అలా జరిగిందా లేక అధికారుల అలసత్వం కారణము తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు కొన్ని గ్రామాలలో అయితే ఊరు బయట ఉండడం వలన మందు బాబులకు ఇవి అడ్డాలుగా మారాయి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు చెత్త సేకరణ కేంద్రాలు పర్యవేక్షించవలసిన అవసరం లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రజలులోకి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతూ ఉంటే చిట్వేలి మండలంలో ఎస్డబ్ల్యూ పిసిలు పనిచేయడం లేదు ప్రభుత్వ ఆలోచన బాగానే ఉన్నప్పటికీ వాటి సేకరణ కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ కూడా ఇంకా కొన్ని పంచాయితీలలో ప్రజలకు పూర్తిగా పంపిణీ జరగలేదు అని విమర్శలు ఉన్నాయి గ్రామాలలో పరిశుభ్రతను పాటించడానికి బ్రాండ్ అంబాసిడర్ను కూడా నియమించుకోవడం జరిగింది బ్రాండ్ అంబాసిడర్లకు పరిస్థితి ఏంటి వారు కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తు న్నారా అనే దాని పైన కూడా విమర్శలు ఉన్నాయి ప్రభుత్వం నుండి వారికి జీత భత్యాలు అందడం లేదని విశ్వసనీయ సమాచారము అందుకు వారు కొన్ని పంచాయతీల్లో కార్యక్రమాలు కూడా దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఏది ఏమైనప్పటికీ ఎస్ డబ్ల్యు పిసిల పనితీరుపై ఉన్నతాధికారుల తక్షణమే దృష్టి ఉంచి వాటిని సజావుగా జరిగేటట్లు చూస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ఎస్డబ్ల్యూ పిసి కేంద్రాలను కచ్చితంగా వాడుకలోనికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని వాడుకులోనికి తీసుకు వస్తామని తెలియజేశారు

## పెనగలూరులో రుద్దుడే...రుద్దుడు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోపణలే కాదు ఆయన చేసిన అత్యుత్తమ అవినీతి పాలన గురించి పెనగలూరు మండల ప్రజలు కోడైకొస్తున్నారు. ప్రభుత్వ భూములను పెద్దలకు అప్పగించడంతో పాటు, వాటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రికార్డులు సరి చేయడం, ఫిర్యాదు చేసిన వారి వివరాలు కబ్జాదారులకు ఇచ్చి సెటిల్మెంట్లు చేయడం, ప్రతిఫలంగా మంచి బహుమానాలు పొందడం అధికారి దినచర్య అని, అందుకే ఆయన హయాంలో అక్రమార్కుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిందని, ఆయన వేసిన అవినీతి బాట ఇప్పుడు పెరిగి పెద్దది ప్రభుత్వ భూములు, స్థలాలు కనిపించకుండా పోయే ప్రమాదం మండలంలో ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఆ అధికారి ఘనకార్యంతో కొందరు నష్టపోగా అడ్డదారిలో మాత్రం అనేకమంది భారీగా బాగుపడ్డారు.

**రెవిన్యూ గ్రామానికి ఒక్కరు**

పెనగలూరు మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక్కో నాయకుడి హవా కొనసాగుతుంది. కొనసాగడం అంటే వీరేదో ప్రజలకు మేలు చేస్తారని అర్థం కాదు. ప్రభుత్వ భూములు చాలావరకు వీరి కబంధహస్తాలలో చిక్కికుపోయాయని. రాజకీయ నాయకులు కావడం, పార్టీలు అండదండలు ఉండడంతో అధికారులు కూడా వీరు పాడే పాటకు తాళం వేస్తూ తాంబూలాలు తీసుకోవడం తప్పితే ఇక్కడ చేసిందేమీ లేదు. అందుకే పెనగలూరు మండలంలో కొందరు నాయకులకు ప్రభుత్వ ఆస్తులు ఎక్కువగా ఉంటాయి. మరి వీరు ఎలా భూములను కొల్లగొడతారు అంటే అమాయకులైన దళిత,



గిరిజనులను అడ్డం పెట్టుకొని, వారు పేదవారు వారికి భూములు లేవు మా హయాంలో వారికి భూమి కల్పిస్తున్నామంటూ పేదల ముసుగులో చాలామంది పెద్దలు ఆస్తులు పోగు చేసుకున్నారు. మరి ప్రభుత్వ భూములే కదా మన సొమ్ము ఏమి పోయిందిలే అని అనుకొని గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో రుచితం వందలాది కోట్ల రూపాయల ప్రభుత్వ భూములలో అక్రమార్కుల పంట జోరుగా పండుతుంది. రికార్డులను దిద్దడంలోనూ, కొత్త రికార్డులను సృష్టించడంలోనూ పెనగలూరు రెవిన్యూ శాఖలో అత్యుత్తమైన ప్రావీణ్యం గల వారు ఉండడంతో కబ్జాదారులకు పెనగలూరు మండలం కల్పవృక్షమైంది. మరి ఎన్ని రికార్డులు కొడుతున్న పెనుగలూరు రెవిన్యూ పై జిల్లా అధికారుల సెన్సార్ కట్ మొదలు పెడితే విలువైన ప్రభుత్వ భూములు కాపాడవచ్చు. మరి అంతా మనవారే అని సర్దుకుపోతారో, లేక ప్రభుత్వ భూములె కదా మన సొమ్ము ఏమి పోయింది లేనని ఊరుకుంటారో, లేక చర్యలు తీసుకుని ప్రభుత్వానికి పేదలకు మంచి చేస్తారో ఇక అధికారులపైనే భారం ఉంది.

## అంతర్జాతీయ టూరిజం మ్యాపులో...

(మొదటి పేజీ తరువాయి)

పథంలో నడిపించేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు వెళుతున్నామన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... కులమతాలకు వర్గాలకు అతీతంగా పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా గండికోట ఉత్సవాలను జిల్లా యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. జిల్లా యంత్రాంగం గండికోట ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరు సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల క్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు. అక్టోబర్ 7వ తేదీన నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గండికోటకు స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుండి నిధులు కూడా విడుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ముందుగా అతిధులతో కలిసి జిల్లా కలెక్టర్.. ఎంట్రన్స్ గేట్, ఎక్వేరియన్ ఫెసిలిటీ సెంటర్, నూతన ఎస్.బి.ఐ. ఏటీఎం, నూతన ఒహెచ్ఎస్ ఆర్, నూతన వెహికల్ పార్కింగ్, నూతన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, కిడ్స్ ప్లే జోన్ లను ప్రారంభించారు. పర్యాటక దినోత్సవ గండికోట ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలం కరణ గండికోట ప్రాంతం కన్నులవిందు చేసింది. అనంతరం ఇంటాక్ సంస్థ వారు ప్రచురించిన గండికోట ఇంఫ్ఫార్మేషన్ పాకెట్ డైరీ, తెలుగు రచయిత తవ్వా ఓబుల్ రెడ్డి రచించిన గండికోట బుక్ (5వ ఎడిషన్) అవిష్కరణలతో పాటు.. గండికోట అభివృద్ధి కమిటీ తరపున నియమించిన మ్యాన్ పవర్ కు నియామక పత్రాలను అలాగే పర్యటన్ దీదీ %ఒ% పర్యటన్ మిత్రలకు సర్టిఫికెట్ లను అతిధులతో కలిసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులు, కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, గండికోట సర్పంచ్ గురు ఈశ్వర్, ఎంపీటీసీ పద్మావతమ్మ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, టూరిజం మేనేజర్ రాం కుమార్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి హౌస్ అరెస్ట్



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట మండలం ఆకేపాడు లోని ఆకే పాటి ఎస్టేట్లో ఎమ్మెల్యే ఆకే పాటి అమర్నాథ్ రెడ్డిని శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. శుక్రవారం తిరుమలలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నారు. తిరుపతి కి వెళ్లి జగన్ను కలవకుండా తెల్లవారుజామున 5 గంటల నుంచి అమర్నాథ్ రెడ్డి ఎస్టేట్ వద్ద పోలీసులు పహారా కాసారు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన రద్దు అయిందని పై అధికారుల నుండి సమాచారం రావడంతో పోలీసులు వెనక్కి తిరిగారు.

## స్థానిక కోర్టును స్థలమును పరిశీలించిన, అదనపు జిల్లా జడ్జి దీనబాబు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట కోర్టు ప్రాంగణంలో తాగు నీటి వసతి కోసం బోర్వెల్ వేయడం మహిళా న్యాయవాదులకు, వివిధ ప్రాంతాల నుంచి కోర్టుకి వచ్చే ప్రజల కోసం విడివిడిగా మరుగుదొడ్ల నిర్మాణం పై మూడవ అదనపు జిల్లా జడ్జి దీనబాబు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఇదే సమయంలో రాజంపేటకు మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కోసం స్థానికంగా ఉన్న రెవెన్యూ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకునే అంశంపై రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులతో ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది నాసర్ న్యాయవాది జానీ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### – వైకాపా రాష్ట్ర నేత సింగారెడ్డి సతీష్ రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: తిరుమల లడ్డుపై ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమని వైకాపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంపై బురద చల్లేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను బజారుకు ఈడ్చడం సరైంది కాదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాత ఉన్న టిటిడి బోర్డు వ్యవహార శైలిని మెచ్చి, ఆ మాదిరిగా అన్ని చోట్లా నడుచుకోవాలని చెప్తుంటారన్నారు. అంతటి గొప్ప సంస్థను ఇతరులకు అప్పజెప్పే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు పన్నాగం చేస్తున్నట్లు ఆరోపించారు. ఆయన తొందరపాటు, మతిభ్రమించిన చర్యల వల్ల ప్రస్తుతం టిటిడి బోర్డు అప్రతిష్ఠ పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ హిందువులు గమనించాలని కోరారు. టిటిడి ఇఓ శ్యామల్ రావు, సిఎం చంద్రబాబు పొంతన లేని మాటలు మాట్లాడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తిరుమల లడ్డులో నెయ్యి కల్తీపై ఆయన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉందన్నారు. జూ న్ 12న నెయ్యిపై కల్తీ అయిందన్నారు.. నిరాదరణమైన ఆరోపణలను ఒక వ్యక్తిపై మాట్లాడడం కారణంగా నిర్దోషిత్వాన్ని నిరూపించేందుకు వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమలకు బయలుదేరేందుకు సిద్ధం అవుతుండగా.. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. సిఎం చంద్రబాబుకు మతిభ్రమించి, వైఎస్ జగన్ పై ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లోని వ్యతిరేకతను కప్పిపుచ్చు కోవాడాని కొత్త నాటకా లు సృష్టిస్తే ప్రజలు పిచ్చోళ్లు అనుకున్నారా! అని నిలదీశారు. వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మోసాలపై గోల్డెన్ వ్యాలీలో అతిథి ఉపన్యాసం




కురబలకోట,మేజర్ న్యూస్ : డిజిటల్ మోసాలపై ఆర్థిక అక్షరాస్యత మరియు అధిగమించే వ్యూహాలపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎంబీఏ) మరియు బి.టెక్ విద్యార్థులకు శుక్రవారం అతిథి ఉపన్యాసం నిర్వహించగా సుమారు 110 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో భాగంగా అంగళ్లు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీలక్ష్మి ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత అవగాహన బృందం నుండి శ్రీకాంత్ మరియు పూర్ణిమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీలక్ష్మి పొదుపు ప్రాముఖ్యతను చెప్పారు మరియు ప్రతి విద్యార్థి పొదుపు అలవాటును మరియు వివిధ రకాలను అలవర్చుకోవాలని ఆమె సూచించారు.బ్యాంకింగ్ ఉత్పత్తులకు సంబంధించి పూర్ణిమ బడ్జెట్,సైబర్ క్రమ్ మరియు సైబర్ మోసగాళ్ళు అమాయక బాధితులను ఎలా టార్గెట్ చేస్తున్నారు మరియు వివిధ రకాల మోసాలు ఉన్నాయని శ్రీకాంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముందుగా, మోసగాళ్లు నిధులను దొంగిలించడానికి మాల్వేర్ లేదా ఉల్లంఘన వ్యవస్థలను ఉపయోగిస్తారు.రెండవది,ఫిషింగ్ లేదా తప్పుగా సూచించడం ద్వారా బాధితుడు ఆధారాలను బహిర్గతం చేయడం లేదా లావాదేవీలు చేపట్టడం.మూడవది,బాధితుడు స్వచ్ఛందంగా నిధులను మోసపూరిత పథకం లేదా నకిలీ ఇ-కామర్స్ సైట్‌లోకి బదిలీ చేస్తాడన్నారు.గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ (జీవీఐసీ) యొక్క ఐ/సి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మధుసూధన్ నాయక్,భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 800 డిజిటల్ చెల్లింపు మోసం కేసులు నమోదవుతున్నాయని,గత మూడు సంవత్సరాలలో,రిటైల్ డిజిటల్ చెల్లింపులు విలువలో 24 శాతం మరియు వాల్యూమ్ సంవత్సరంలో 53 శాతం పెరిగాయని నొక్కిచెప్పారు.బీఈఎస్ మోడల్ స్కూల్ డైరెక్టర్ ఎన్‌పీ రావు ఏటీఎం సెంటర్లలో కొందరు మోసాలకు పాల్పడి అమాయకులు,అక్షరాష్యులు ఉన్న డెబిట్ కార్డుల వినియోగదారులు ఎలా మోసపోతున్నారో ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులు ఆర్థికంగా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అగ్నిమాపక ఇన్చార్జ్ అధికారి రామయ్య పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విన్యాసాల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఇంటి వద్ద అగ్గిపుల్లలతో ఆడుకో కూడదని చిన్న నిప్పులు పెద్ద మంటగా ఏర్పడి ఇండ్లలోని గ్యాస్ సిలిండర్ పేలి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, చిన్న పిల్లలకు అగ్నిపెట్టెలు దూరంగా ఉంచాలన్నారు. పెద్ద పెద్ద పరిశ్రమలో అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు ఎలా ఎదుర్కోవాలి అన్న విషయాలు విన్యాసాలు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయని, ఉపాధ్యాయులు,ఫైర్ సిబ్బంది సుదర్శన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు సబ్సిడీ ఉలవలు సద్వినియోగం చేసుకోండి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ లోని రైతులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి బీసీ సంఘ నాయకుడు స్వామి రెడ్డి కోరారు. శుక్రవారం పరస తోపు సచివాలయంలో అంబేద్కర్ పంచాయతీలోని రైతులకు 10 కిలోలు ఉలవలు 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేసి బీడు భూముల్లో పంట వేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఈక్రాప్, ఈ కేవైసీ చేయించుకుని ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, ఇతర రైతులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు రాజారెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కలసి రండి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె గ్రామపంచాయతీ అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులు ప్రజలు పలు సూచనలు సలహాలు చేయాలని కార్యదర్శి సుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం రామాలయ సత్రంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల లో భాగంగా జరిగిన గ్రామ సభలో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు, వైద్య సదుపాయాలపై కార్యదర్శి సుబ్రహ్మణ్యం వివరించారు. తంబళ్లపల్లెలో మురికి నీటి కాలువల నిర్మాణం, తాగునీటి ట్యాంకు, శనివారం జరిగే సంత విశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఇంకా పలు సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయగా పరిష్కారానికి కృషి చేస్తామని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రామ లక్ష్మమ్మ, టిడిపి నాయకులు నరసింహులు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, వెలుగు సిసి నరసింహులు, పంచాయతీ సిబ్బంది పద్మావతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ వ్యవసాయ ప్రణాళిక సిద్ధం చేయండి

## ఎంపీడీవో సురేంద్రనాథ్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన 2047 విజన్‌లో భాగంగా భవిష్యత్తులో రైతులకు లాభసాటి వ్యవసాయం కోసం వ్యవసాయ ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన ఏఓ, ఏ ఎస్ ఓ, సిరికల్చర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో రాబోయే రోజుల్లో రబీ, ఖరీఫ్ పంటలతో పాటు పండ్ల తోటలు, సిరికల్చర్, వర్షాధారిత పంటలపై రైతుల నుండి సలహాలు, సూచనలు సేకరించాలన్నారు. రైతులు భవిష్యత్తులో వ్యవసాయం పండుగలా చేసుకోవడానికి తక్కువ నీరు, విద్యుత్తు, సేంద్రియ ఎరువులు వాడకం తో వ్యవసాయం లాభ సాటిగా మారి అభివృద్ధి వైపు నడవడానికి 2047 విజన్ కోసం ప్రణాళిక తయారు చేయడానికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం సైతం వ్యవసాయానికి ఉపాధి హామీ, వ్యవసాయ, సిరికల్చర్, హార్టికల్చర్ శాఖల నుండి వచ్చే రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ అధికారి రమణ కుమార్, ఏ ఎస్ ఓ దుర్గ, సిరికల్చర్ అధికారి శ్రీనాథరావు తదితరులు పాల్గొన్నారు.

# బేస్ లైన్ పరీక్షలు నిర్వహించిన టీచర్ నారాయణ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: అభ్యసనా అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా అక్టోబర్ డిసెంబర్ నవంబర్ నెలలో ఎం 1 ఎం 2 ఎమ్3 లీఫ్ అభ్యాసను అభివృద్ధి పరీక్షలు జరుగును విద్యార్థులకు పరీక్షల అవసరము నిమిత్తం తెల్ల ఫోర్ బిట్స్ ఏ ఫోర్ సైజు పేపర్స్ 6 7 8వ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో పరీక్ష సామాగ్రి పంపిణీ చేసినట్లు పాణ్యం నారాయణ తెలిపారు

# వైసీపీ నాయకుల గృహ నిర్బంధం



సుందుపల్లె మేజర్ న్యూస్ తిరుమల లడ్డు వ్యవహారంపై జరుగుతున్న పరిణామాలనుపై అపవిత్రం చేస్తున్న టీడీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం రోజు కలియుగ వెంకటేశ్వర స్వామిని దర్శనానికి విచ్చేయుచున్న వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డికి సంఘీభావం తెలపడానికి సిద్ధమవుతున్న సమయంలో సర్పంచ్ రామా జయచందని గృహ నిర్బంధం చేసిన సుండుపల్లె పోలీసులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని రద్దు చేసుకోవడంతో గృహనిర్బంధం చేసిన మండల వైసీపీ నాయకుల గృహాల నుంచి పోలీసులు తిరిగి వెళ్లడం జరిగింది.

# నూతన తాసిల్దార్‌గా శ్రీధర్ రావు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి తాసిల్దారుగా పీర్ మున్ని స్థానం లో శ్రీధర్ రావు నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్క రించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ అంతా కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే విష యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఈ సందర్భంగా ఆర్ఐ రామ్మోహన్ పీర్ మున్ని నూతన తాసిల్దార్‌కి శుభాకాంక్షలు తెలియ జేశారు

# ఎనిమిది మంది పేకాటరాయుళ్లు అరెస్టు

## రూ48500 నగదు స్వాధీనం - సీఐ శ్రీనివాసులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :పోరుమామిళ్ల మండలం రామాయపల్లె గ్రామ సమీపంలో శుక్రవారం పేకాట ఆడుతున్న చాంద్ బాషా, రామయ్య, జీవి సుబ్బయ్య, సి.ఎస్. రాయుడు, ఎం. రామ్మోహన్, బి. రమణ, వై. సురేంద్రబాబు, జి. నారాయణ 8 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 48,500 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com



# ఆర్డీఓకి చిరు సత్కారం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ఆర్డిఓ వెంకటేశ్వర్లు బదిలీ మీద వెళ్తున్న సందర్భంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి దృశ్యాలువతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమేనని, ఆర్డిఓ వెంకటేశ్వర్లు సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్‌ను సజావుగా జరిపించినందుకు పులివెందుల ప్రజల తరపున అభినందనలు తెలపడం జరిగింది.అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృతివిధ్య శిక్షకులకు శిక్షణ కార్యక్రమం

## నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ద్వారా సమగ్ర శిక్ష అభియాన్ లోని వృత్తి విద్య శిక్షకులకు ఫీల్డ్ టెక్నీషియన్ – హోం అప్లయెనెస్ జాబ్ రోల్ నందు 48 మంది వృత్తి విద్యాశిక్షకులకు శిక్షణ టి ఓ టి కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి రాష్ట్ర స్థాయి సమగ్ర శిక్షణ అధికారులు శ్రీ రావూఫ్ , స్టేట్ గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, శ్రీ రాజశేఖర్ రెడ్డి , వొకేషనల్ కన్సల్టెంట్, సమగ్ర శిక్షణ శ్రీనివాసులు, సూపరిండెంట్, సమగ్ర శిక్షణ నుండి నాక్ నందు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రవూఫ్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణలో నేర్చున్న ప్రతి విషయం మీరు పని చేసే స్కూల్ నందు వృత్తి విద్యను విద్యార్థులకు అందించాలని తెలిపారు. శ్రీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్నీ స్కూల్స్ నందు వృత్తి విద్య నైపుణ్య కేంద్రాలను మరియు వాటికి కావలసిన సామాగ్రిని అందిస్తాం అని, అలాగే మీరు విద్యార్థులకు వృత్తి విద్యను తప్పని సరిగా సమగ్రంగా నేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి కడప అనంతపురం జిల్లాల నుండి 48 మంది వృత్తి విద్య శిక్షకులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి వి. విజయలక్ష్మి, జి సి డి ఓ, కడప హాజరు అయ్యారు. ఈ వృత్తి నైపుణ్య శిక్షకులకు శిక్షణ కార్యక్రమం దాదాపు 10 రోజులపాటు జరిగింది విజయవంతంగా అందరూ శిక్షణ పూర్తి చేశారని త్వరలో అందరికీ ధృవీకరణ పత్రాలు అందించటం జరుగుతుంది అని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యం.రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వొకేషనల్ కోఆర్డినేటర్ శ్రీ మధు మోహన్, నాక్ సెంటర్ ఇన్చార్జి చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలపై జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో భూ సమస్యల పరిష్కార వేదికగా బద్వేల్ లో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, పోరుమామిళ్ళ మండల కార్యదర్శి రవికుమార్ , ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏ గ్రామంలో చూసినా భూ సమస్యలు మితిమీరి పోతున్నాయన్నారు. ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా చూడాలన్నారు.కడప జిల్లా నుండి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి వినతి పత్రాలు ఇచ్చి సమస్యల పరిష్కారం కోసం బద్వేల్ లో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు కలసపాడు , పోరుమామిళ్ల, బి కోడూరు, కాశినాయన మండలం మొదలుకొని అట్లూరు మండలం వరకు భూ భాధీతులనుండి అర్జీలు స్వీకరించి సిపిఐ రాష్ట్ర నాయకత్వం రామకృష్ణ కి, గుజ్జుల ఓబులేసు , గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్రకి సమస్యల వినతి పత్రాలు అందించి ఆ సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పని చేస్తోదన్నారు. బద్వేల్ నియోజక ఏరియా సమితి పేదలకు అండగా ఉంటుందన్నారు. బద్వేలు నియోజకవర్గం లోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పోరుమామిళ్ల పట్టణంలోని తిరుపతి రెడ్డి కాలనీ 10 సంవత్స రాలు నివాసమున్న ఇంటి పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కార్యవర్గ సభ్యులు జాకోబ్, ప్రసాద్, బి కోడూరు మండల నాయకులు ప్రసాద్, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పీరయ్య, మండల నాయకులు బెల్లం భాష, నారాయణ, చాంద్ భాషా, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# డిటిసిని కలిసిన బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి. వి. సుబ్బారెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : జిల్లా డిటిసిగా శనివారం బాధ్యత చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని కడపలోని తన కార్యాలయంలో బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ముందుగా దుశాల్వాతో సత్కరించి టిటిసిగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని కలవడం సంతోషంగా ఉందని, వారితో కలిసి పలు విషయాలను ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డివిఎస్ ట్రాన్స్పోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండోలో పోరుమామిళ్ల క్రీడాకారుల ప్రతిభ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలలో పోరుమామిళ్ల క్రీడాకారులు గురువారం కడప ఇండోర్ స్టేడియం నందు జరిగిన అండర్ 17 విభాగములో నలుగురు అబూబకర్, సాజిద్, అమర్నాథ్, చరణ్ లు మంచి ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అలాగే ఎంపిక అయిన క్రీడాకారులు తిరుపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు అక్టోబర్ 6 నుంచి 8వ తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు పాల్గొంటారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కోచ్ లు సుభాష్ ఉస్మాన్ పాల్గొన్నారని మాస్టర్ తెలిపారు.

# 12వ పీఆర్సీ అమలులో జాప్యం ఎందుకు?

## ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష




వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ అమలులో జాప్యం ఎందుకని? ఏస్టీయూఏపి జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఎస్టీయూఏపీ కార్యాలయంలో రీజియన్ కన్వీనర్ వి.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు అణుగుణంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన దాటిందని, అయితే ఉపాధ్యాయుల ఆర్థిక, ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ చూపలేదన్నారు. దీంతో ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రమణారెడ్డి, బాలగంగారెడ్డి లు మాట్లాడుతూ 12వ పిఆర్సి 2023, జులై నుంచి అమలు చేయాల్సి ఉండగా.. జాప్యం కారణంగా 30 శాతం ఐఆర్ ను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త పిఆర్సి అమల్లోకి వచ్చే వరకు 30 శాతం మధ్యంతర భృతిని కూడా ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వం నిలిపేసిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, పదవీ విరమణ ప్రయోజనాలు, సంపాదిత శెలవులకు సంబంధిత నగదు చెల్లింపు, పాత బకాయిలు చెల్లించాలన్నారు. పాఠశాలల మెయింటెనెన్స్ గ్రాంట్లు, కంటెన్జెన్సీ గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా వేంపల్లె, చక్రాయపేట మండలాల నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శివమునెమ్మకు ఎస్టీయూఏపీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు రషీద్ ఖాన్, సుధాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, కన్వీనర్ శివారెడ్డి, లక్ష్మీ నరసింహ జనార్దన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, బాబు, ఎస్. ధర్మారెడ్డి, రాజశేఖర్, డి.ధర్మారెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అనువైన షోరూం

## హెడ్ లెసన్ సత్యన్



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగరంలోని వినియోగదారులకు అనువైన షోరూంగా తమ మలబార్ గోల్డ్ పేరు పొందిందని ఆ సంస్థ హెడ్ లెసన్ సత్యన్ పేర్కొన్నారు శుక్రవారం షోరూం లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప షో రూం లో 27 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని చెప్పారు మహిళలకు, పురుషులకు లైట్ వెయిట్ ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామని తెలిపారు వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందు చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చున్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఇసాక్, కస్టమర్లు మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాల" లో 'పరిశుభ్రత' కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల"లో "స్వచ్ఛతా హీ సేవా" లో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం శుక్రవారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాల బాలికల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలు మరియు ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవా పథకము అధికారి డాక్టర్ జయమ్మ విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మరియు పీ.డి డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# బద్వేలుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

### అక్టోబర్ 1న భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండిలి(సిపిఐ)

### బద్వేల్ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేలు

గోపవరం, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్వేలులో అక్టోబర్ 1న నిర్వహించబోయే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ బద్వేల్ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు బద్వేలు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా, రాష్ట్ర కార్యదర్శి కె, రామకృష్ణ గారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, గారు, గుజ్జుల ఈశ్వరయ్య గారు, కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారు, పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బద్వేల్ మండలంలో భూకబ్జాలు విచ్చలవిడిగా జరిగాయని భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నిసార్లు పర్యటనలు చేసిన రెవిన్యూ అధికారులకు రిప్రెంటేషన్ చేసిన ఫలితం లేదని అధికారులు భూమాఫియాలతో చేతులు కలిపి ముడుపులు తీసుకుంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారే తప్ప భూకబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని వారు మండిపడ్డారు . కాసులకు కక్కుర్తి పడి రెవెన్యూ అధికారులు వేల ఎకరాల భూములు కొంతమంది బడా బాబులకు కట్టబెడుతుంటే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములలో బడుగు బలహీన వర్గాలను ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి వారికి రెండు సెంట్ల జాగా కోసం భూ పోరాటాలు నిర్వహిస్తే ఆగ మేఘాల పైన పోలీస్ రెవెన్యూ యంత్రాంగం రెక్కాడితే కానీ డొక్కాడని పేదవారి గుడిసెలను కూల్చివేసి కాల్చివేస్తారు. మరి వందల వేల ఎకరాలు ఆక్రమించుకొని కోట్లకు అమ్ముకొని



సొమ్ము చేసుకుంటుంటే రెవిన్యూ అధికారులకు చీమకుట్టినట్లైనా ఉండదా అని ఆయన ప్రశ్నించారు. బద్వేల్ మండలంలో సంవత్సరాల తరబడి సాగు చేసుకుంటున్న దళితుల భూములను సైతం అక్రమ ఆన్లైన్ చేశారన్నారు. అక్టోబర్ 1న బద్వేల్ పట్టణంలో జరగబోయే బహిరంగ సభకు రెవెన్యూ అధికారులతో విసిగి వేసారిన భూ బాధితులు మీకు జరిగిన అన్యాయంపై అర్జీలతో రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేలు మండల నాయకులు హరి కృష్ణ దాసు సుధాకర్ రాజశేఖర్ బ్రహ్మయ్య సుబ్బారెడ్డి వెంకటేష్ వీరయ్య కృష్ణ మహిళా నాయకులు తిరుమల వెంకటలక్ష్మి కృపమ్మ దేవి రాములమ్మ ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు

# సనాతన ధర్మం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ధర్మ పరిరక్షణకు సంఘీభావ దీక్ష

### జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : సనాతన ధర్మం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని జమ్మలమడుగు జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ నారపుర స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయక్షిత దీక్షకు మద్దతుగా జమ్మలమడుగు పట్టణంలో జన సైనికులతో కలిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగార్జున ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిరక్షణకై సంఘీభావ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రతి మతంలో సనాతన ధర్మం ఉంటుందని, ఆ ధర్మాన్ని పాటిస్తూ కాపాడుకోవాలని కోరారు. అన్ని మతాల కంటే హిందు మతంలోని సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలు చాలా గొప్పవన్నారు.తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ చేయడం చాలా దారుణం అన్నారు. అందుకే మేము సంఘీభావ దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు వనం గురుకుమార్, పవన్ కుమార్, నరసింహ, ధర్మల్ సుబ్బు, హరినాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, వెంకటేష్, వినయ్, ఉదయ్, సుధాకర్, సుధీర్, గౌరిగి శ్రీనివాసులు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థిని శాలువా కప్పి సన్మానించిన సాయి తేజ పాఠశాల అధ్యాపకులు



ఖాజీపేట మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలోని బీసీ కాలనీకి చెందిన గురు వెంకట జ్యోతి స్వరూప్ నీట్‌లో సత్తా చాటి కర్నూల్ మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్ సీటు సాధించడంతో తమ పూర్వ విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి స్టేట్ వైడ్ 1857 ర్యాంకుతో ఎంబిబిఎస్ సీటు సాధించడంతో శుక్రవారం రోజున సాయి తేజ పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థి గురు వెంకట జ్యోతి స్వరూప్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థి గురు వెంకట జ్యోతి స్వరూప్ మాట్లాడుతూ నా విద్యాభ్యాసం ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ వరకు సాయి తేజ హై స్కూల్ నందు కొనసాగిందని విద్యపై నాకున్న శ్రద్ధ వలన మా ఉపాధ్యాయుల సైతం నన్ను ఎంతగానో ప్రోత్సహించారని మొదటి నుంచి వారి ప్రోత్సాహము నుండి నేను ర్యాంకు సాధించేందుకు తోడ్పడిందన్నారు. విద్యార్థి తండ్రి చికెన్ బాబు మాట్లాడుతూ తన కుమారుడు మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన ఎం.బి.బి.ఎస్ సీటు సాధించినందుకు నాకు ఎంతో సంతోషంగా గర్వంగా ఉందన్నారు. పోటీ పరీక్ష లలో సీటు సాధించేందుకు చాలా కష్టపడ్డాడని తెలియజేశారు. అంతేకాకుండా తన కుమారుడు విజయం సాధించినందుకు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు సాయి తేజ పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో సాయి తేజ పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్క రాష్ట్రాల వారికి కౌన్సిలింగ్

### డిఎస్పి మురళి సీఐ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పక్క రాష్ట్రాల నుండి బ్రతుకుతెరువు నిమిత్తం వచ్చినవారికి పులివెందుల డిఎస్పి మురళి అర్బన్ సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పులివెందుల పట్టణం నందు జరుగుతున్న నేరాలు నేపథ్యంలో వాటి నివారణ చర్యల్లో భాగంగా ఈరోజు పులివెందుల డీఎస్పీ, పట్టణ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉంటూ పనులు చేస్తున్న వెస్ట్ బెంగాల్, బీహార్ హరియన్న, ఒడిశా, ప్రాంతాల నుండి మొత్తం 60 మందిని స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి వివరాలు, వేలిముద్రలు నమోదు చేయించడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ పోలీస్‌కి ఘనంగా సన్మానం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళ్ళిన ఎస్సై విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటన్న సుబ్బారాయుడు పోలీస్ నరసింహకు స్థానిక ఎస్సై చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, సాంబ శివారెడ్డి పూజ శివ యాదవ్ మేకల సుధాకర్ నరసింహ గౌడ్ ,బోలా శ్రీనివాసులు,గుర్రయ్య,గురుమూర్తి పాల్గొన్నారు.

# నేడు "మన ఇల్లు మన గౌరవం"



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నేడు శనివారం "మన ఇల్లు-మన గౌరవం" గ్రామసభ నిర్వహించాలని ఎంపీడీవో మహబూబ్బి తెలిపారు.. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈనెల 30 లోపు బి ల్ ,..ఆర్ ల్ , ఆర్ సి పనులు నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చెయ్యాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కలసపాడు విద్యుత్ శాఖ నూతన సబ్ ఇంజనీర్‌గా వినోద్

కలసపాడు, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలంలో విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న. వినోద్ రెగ్యులర్ ట్రాన్సఫర్స్ తరుణంలో ఉన్నతిధికారుల ఆదేశాల మేరకు కలసపాడు కు సబ్‌ఇంజనీర్ గా విద్యుత్ శాఖ మండల అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో వినోద్ సబ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి పురం ఏ ఈ సుబ్రహ్మణ్యం, కలసపాడు మరియు సింహాద్రి పురం విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాల మండల స్థాయి పోటీలు



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలలోని ఎగువ లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ పై పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించి, విజేతలను ఎంపిక చేశారు. ఈ అంశంపై మండల వ్యాప్తంగా వివిధ హైస్కూల్లలోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. వ్యాసరచన పోటీలో ఎగువ లింగాల హైస్కూల్ కు చెందిన కె.యశ్వంత్ రెడ్డి అనే విద్యార్థి మొదటి స్థానం సాధించగా, వక్తృత్వ పోటీలలో పార్నపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పద్మ ప్రణతి అనే విద్యార్థిని మొదటి స్థానం సాధించారు. మండలస్థాయిలో విజేతలయిన ఈ విద్యార్థులు డివిజనల్ స్థాయిలో జరిగే స్వర్ణాంధ్ర - 2047 పోటీలలో పాల్గొని ఇతర మండలాల విద్యార్థులతో పోటీపడతారని, అందులో విజేతలైన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయిలో విజేతలయిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని లింగాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసుల రెడ్డి, ఎం ఈఓ 2 రామకృష్ణయ్య వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 రాష్ట్ర విజన్ ప్లాన్ విద్యార్థులపాత్ర అనే అంశంపై లింగాల మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంఇఓలు, లింగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, రఘునాథ రెడ్డి, సెల్వరాజ్ ,రామిరెడ్డి తదితరులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న బాల చెన్నయ్య అనే వ్యక్తిని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు,ఎస్సై చిరంజీవి తెలిపారు. వారు మాట్లాడుతూ అక్రమంగా గంజాయిని ఇతర ప్రాంతాల నుండి తెచ్చుకొని విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం రావడంతో సోదాలు నిర్వహించి 1100 గ్రాముల గంజాయి ఆకును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి జేఈ ఆకస్మిక మరణం



కలసపాడు మేజర్‌న్యూస్ కలసపాడు మండలం అక్కివారిపల్లె గ్రామానికి చెందిన నేరాల వెంకటరమణ గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. నేరాల వెంకటరమణ వృత్తిరీత్యా బి కోడూరు మండలం నందు ఉపాధి హామీ పథకం నందు పని చేయుచుండగా అనారోగ్యం ఉండగా గురువారం మరణించినాడు. మరణవార్త తెలిసిన వెంటనే బద్వేల్ క్లస్టర్ ఏపీ డి ఆనంద్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ల జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ ముత్తుముల మల్లేశ్వర రెడ్డి ఏపీవో బి కోడూరు పోరుమామిళ్ల కలసపాడు కాశినాయన మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది పరామర్శించి నివాళులర్పించారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు కలరు మరణ వార్త తెలిసిన వెంటనే బంధువులు స్నేహితులు గ్రామస్తులు శోభసముద్రంలో మునిగిపోయారు.

# యువత మత్తు బారిన పడకుండా చూడాలి

## లింగాల ఎంపీడీఓ లోకేశ్వర్ రావు

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ అధ్యక్షతన పులివెందుల పోలీస్ శాఖ వారి సహకారంతో నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అనే అంశం పై శుక్రవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ లోకేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ లో సరదా ల కోసం మత్తు పానీయలు, పదార్ధాల అలవాట్లు కాకుండా యువత విద్యార్థి దశ నుండే తన జీవన శైలి అందరికి ఆదర్శంగాను తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు వచ్చేలా, విద్యా బోధనలు నేర్పిన గురువులకు గౌరవం పెంచేలా సామాజిక స్పృహ కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులు గా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు బానిస అవుతున్న పక్క వారిని సన్మార్గం లో నడిచేలా చేయడం ఒక్క స్నేహం తోనే సాధ్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాశాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం మాట్లాడుతూ సరదా సరదాగా అలవాట్లు చివరికి ఆ వ్యక్తి తో పాటు వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేయడమె కాకుండా ఆరోగ్యం క్షిణించడం తద్వారా ఆర్థికంగానూ వెనుకబాటుకి గురి కావడం సమాజంలో గౌరవం కోల్పోవడం జరుగుతుంది కావున చిన్న వయసు నుండే మంచి నడవడికలు అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సమాజం లో




యువత వారి వారి పుట్టినరోజు లాంటి వేడుకలలో ఫ్యాషన్ ప్రపంచం వైపు ఉందని, అలాంటి సందర్భాలలో విద్యార్థి దశ నుండే రక్తదానం, మొక్కలు నాటడం, పేదలకు, వృద్దులకు సహాయక కార్యక్రమాలతో ఆ ఫ్యాషన్ ను సమాజ హితం వైపు పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం,ప్రాథమిక వైద్యాశాల సూపర్వైజర్ కుసుమ కుమారి, పంచాయతీ సెక్రటరీ విజయ జ్యోతి, మహిళా పోలీస్ రాజేశ్వరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి మండల కో. ఆర్డినేటర్ మస్తాన్ బాషా, రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట

### రాష్ట్ర ముస్లిం మైనారిటీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి సిద్ధారం ఖదిరుల్ల



ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఖాజీపేట లో ఖాజీపేట మేజర్ పంచాయతీ సచివాలయంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి సిద్ధారం ఖదిరుల్ల ఖాజీపేట మేజర్ పంచాయతీ సెక్రటరీ యం.వి రమణారెడ్డి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ హాజరయ్యారు రాష్ట్ర ముస్లిం మైనారిటీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి సిద్ధారం.కదిరుల్ల మాట్లాడుతూ టి.డి.పి ప్రభుత్వంలో ముస్లింలకు న్యాయం జరుగుతుందన్నారు మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఖాజీపేట మండలంలోని ప్రజలకు చేసిన సేవలను వారు గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ 2 తులసి కుమార్ రెడ్డి పిఓపిఆర్డి వెంకటసుబ్బారెడ్డి టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి కేకే బ్రదర్స్ ఖలీల్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుని ఆత్మహత్య



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: యర్రగుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు కిందపడి గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య పాల్పడినట్లు రైల్వే పోలీసులు శుక్రవారం తెలిపారు. సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించారు. మృతుడి వయస్సు 20- 25 ఏళ్ల లోపు ఉంటుందని తెలిపారు. మృతుడు నల్ల తెల్ల గీతలు షర్టు,బ్లూ కలర్ నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వద్ద చెన్నై నుంచి ఎర్రగుంట్ల కు రైల్వే టికెట్ కూడా కలదు అన్నారు వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఎవరైనా ఆచూకీ తెలిసిన తెలిసినవారు ఎర్రగుంట్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## 29న ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

కడప, మేజర్‌న్యూస్: సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్సె ప్టెంబర్ 29న చేస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే ప్రసారమవుతుందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లను పూర్తి షో కొత్త సీజన్ ప్రారంభం కానుంది ఈ సీజన్ లో గాయిని గాయకులు విలేజ్ వొకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లగా పోటీపడుతారు. ఈ జట్లకు మెంటర్లగా రేవంత్, రమ్య బెహరా, అనుదిప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయిని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణితలుగా వ్యవరించానున్నారు.

## నగరంలో ఫ్రైడే డ్రైడే



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నీరు నిలువ ఉన్న ప్రాంతంలో నీళ్లు నిలువ లేకుండా చేయగలిగితే దోమలు వృద్ధి కాకుండా ఉంటాయి. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుని దోమలు పుట్టకుండా చేసుకోవాలన్నారు. కొన్ని నివాస గృహాలు పరిశీలించి వెంటిలేషన్ లేకపోవడం వల్ల దోమలు బాగా వృద్ధి చెందుతాయని కావున వెంటిలేషన్ ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్‌తో అక్కడి ప్రజలు నీరు ఎక్కువగా ప్రవహించడం వల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని త్వరగా తమ ఇబ్బంది తొలగించాలని కోరగా, కమిషనర్ వారికి ఒక వారం లోపల మీ సమస్యకు పరిష్కారం చూస్తామన్నారు, జూన్ మాసం నుండి డిసెంబర్ వరకు దోమల బెడద ఎక్కువగా ఉంటుంది వీటి వలన జ్వరాల బారిన పడినవారు ఆర్ఎంపీ ల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి మీ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లావైద్య అధికారులు సూచించారు. మలేరియా వల్ల వచ్చే అనర్థాలను సహాయ మలేరియా అధికారి వెంకటరెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య పిహెచ్సి,యూపీఎస్సీ డాక్టర్లు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి డాక్టర్ జోష్ణ డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్వోలు ప్రసాద్ రాఘవేంద్ర రాజు రవిశంకర్ రాజు సూపర్వైజర్ ఓబులేసు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మునిసిపల్ వర్కర్లు, సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.